# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 తేది. 9.9.2014

యుఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ విజేత సానియా మీర్జా మంగళవారం సిఎం అధికార నివాసంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును కలిశారు. కేసిఆర్ గారి ప్రోత్సాహం వల్లే తాను టైటిల్ సాధించగలిగానని సానియా చెప్పారు. సానియా మీర్జాను ముఖ్యమంత్రి మనసారా అభినందించారు. సానియా సాధించిన విజయం మరెంతోమందికి ప్రోత్సాహన్ని, స్ఫూర్తిని అందిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. భవిష్యత్తులో సానియా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున అవసరమయిన సాయం అందిస్తామని సిఎం వెల్లడించారు. తన విజయాన్ని తెలంగాణ ప్రజలకు, భారత ప్రజలకు అంకితమిస్తున్నట్లు సానియా ప్రకటించడం పట్ల కూడా కేసిఆర్ అభినందనలు తెలిపారు. త్వరలో ప్రభుత్వం తరపున సానియాను సన్మానించనున్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం